సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 26 | మంగళవారం 20.10. 2026 | పేజీలు :4 | వెల: 2



సింగరేణి అధికారులకు దసరా కానుక..

- కోలిండియా తరహాలో వేతనాల పెంపు
- ఎగ్జిక్యూటివ్ క్యాడర్--1 నుంచి 7 వరకు 1,800 మందికి లబ్ధి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో ఉత్తర్వులు జారీ
- అక్టోబరు జీతాల నుంచే పెరిగిన వేతనాలు అమలు

సింగరేణి సంస్థలోని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం దసరా పండుగ కానుక ప్రకటించింది. కోలిండియా తరహాలో వేతనాల పెంపునకు ఆమోదం తెలుపుతూ సంస్థ డైరెక్టర్ గౌతమ్ పోట్రు సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ మేరకు తీసుకున్న ఈ నిర్ణయంతో సంస్థలోని ఈ-1 నుంచి ఈ-7 గ్రేడ్లలో విధులు నిర్వహిస్తున్న సుమారు 1,800 మంది అధికారులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరనుంది. గతంలో కోలిండియాలో తలెత్తిన వేతన వ్యత్యాసాల పరిష్కారానికి మహారత్న సంస్థల విధానాన్ని వర్తింపజేస్తూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. అదే తరహా విధానాన్ని సింగరేణిలోనూ అమలు చేయాలని అధికారుల సంఘం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేసింది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన, దసరా లోపే అధికారులకు శుభవార్త అందించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. దీంతో సింగరేణి బోర్డు 585వ సమావేశంలో వేతన సవరణకు పూర్తిస్థాయి ఆమోదం లభించింది. ఈ సవరించిన పే-స్కేళ్లు 2017 జనవరి 1వ తేదీ నుంచి నామమాత్రంగా (నోషనల్) అమల్లోకి వచ్చినప్పటికీ, ఆర్థికపరమైన లబ్ధి మాత్రం బోర్డు ఆమోదించిన 2026 సెప్టెంబర్ 25వ తేదీ నుంచి వర్తిస్తుందని యాజమాన్యం స్పష్టం చేసింది. అక్టోబరు నెల జీతం నుంచే ఈ పెరిగిన వేతనాలను చెల్లించనున్నారు.

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్‌ను పరిష్కరించినందుకు సింగరేణి అధికారుల సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ఇంధన అవసరాల కోసం మరింత నిబద్ధతతో పనిచేసి బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచుతామని పేర్కొన్నారు. ఇటీవలే దసరా కానుకగా సింగరేణిలోని 39 వేల మంది కార్మికులకు రూ.596 కోట్ల బోనస్‌తో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 బోనస్ అందించిన సంగతి తెలిసిందే. తాజాగా అధికారుల వేతనాల పెంపుపై ఉత్తర్వులు వెలువడటంతో సింగరేణి వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది.





అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సమ్మిట్

డిసెంబర్ 7 నుంచి 9 వరకు 'ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సు'

- నవంబర్ నెలాఖరుకల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలన్న సీఎం రేవంత్
- స్కిల్స్ యూనివర్సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్ సూర్యోదయ వార్త

భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' ఏర్పాట్లను అంతర్జాతీయ స్థాయిలో చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామికవేత్తలను ఆకట్టుకునేలా ఆ స్థాయిలో సన్నాహాలు ఉండాలన్నారు. ఫ్యూచర్ సిటీలో సోమవారం పర్యటించిన ఆయన.. సదస్సుకు వేదికగా నిలవనున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 'మీ పెట్టుబడులకు మాది భరోసా' అనే ప్రధాన థీమ్‌తో స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. అవసరమైతే సిబ్బంది సంఖ్యను పెంచుకుని, నిర్దేశిత

మిగతా 2 లో

సబ్‌ప్లాన్ నిధుల ఖర్చు పెంచండి!

- ఖర్చులో వెనుకబడిన శాఖలతో ప్రత్యేక మీటింగ్ పెట్టాలి
- ఆర్థిక శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి

2



దసరా వేడుకలకు సొంతూరుకు సీఎం



: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం దసరా పండుగ సందర్భంగా తన సొంత ఊరు నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామానికి రానున్నారు. మొదటి నుండి కుటుంబ సభ్యులు, సొంత గ్రామ ప్రజల మధ్య దసరా పండుగ వేడుకలు జరుపుకునే ఆనవాయుతులో భాగంగా ముఖ్యమంత్రి తన సొంత ఊరికి వస్తున్నారు. ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి 12 గంటలకు సొంత ఊరు కొండారెడ్డిపల్లి గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.మధ్యాహ్నం ఒకటిన్నర గంటల నుండి తన కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తారు. రెండు గంటలకు తన సొంత ఇంట్లో నూతనంగా ఎంపికైన సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం అవుతారు. సాయంత్రం 6 గంటలకు మైసమ్మ దేవాలయానికి చేరుకొని అక్కడ పూజలు చేస్తారు. అనంతరం జమ్మి పూజ లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. తిరిగి హనుమాన్ దేవాలయానికి చేరుకొని గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతారు. రాత్రి 7 గంటలకు రోడ్డు మార్గం ద్వారా ముఖ్యమంత్రి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో తన సొంత ఊరికి మూడవసారి వస్తున్న నేపథ్యంలో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు,బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఎల్‌నినోపై ముందస్తు అలర్ట్!

- కింది స్థాయి వరకు యాక్షన్ ప్లాన్ ఉండాలన్న సీఎస్ సంజయ్ జాజు

కరవు కట్టడికి సబ్ కమిటీ

- భట్టి విక్రమార్క చైర్మన్‌గా ఐదుగురు మంత్రులతో ఏర్పాటు
- తాగు, సాగునీరు, విద్యుత్, కొరత నివారణపై ఫోకస్
- 11.18 లక్షల ఎకరాల్లో పంట నష్టంపై సర్కార్ ఆందోళన



రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది.



ఫార్మా ల్యాబ్‌ల్లో డ్రగ్స్!

- నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చిన ముఠా
- కొండమడుగు, మౌలాలీల్లో మత్తు పదార్థాల తయారీ
- ముఠా గుట్టురట్టు చేసిన ఈగల్ ఫోర్స్, ఎన్సీబీ
- బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయంపై దర్యాప్తు

2



సీజేపీ నేతలకు మరో రెండు రోజుల కస్టడీ!

- అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌ల నిర్బంధం అక్టోబర్ 21 వరకు పొడిగింపు
- ఐదు రోజులు కోరిన ఢిల్లీ పోలీసులు.. రెండురోజులకే అనుమతి

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం!

- పారదర్శక రెవెన్యూ సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి
- 34 నెలల్లో 12.40 లక్షల పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ

4



కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ నోటీసులు!

2



కృష్ణా, గోదావరి జలాలను వాడుకుంటే ఈ కరువుండేదా?

- కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ప్రాణహిత ప్రవాహాన్ని పరిశీలించిన కల్వకుంట్ల కవిత



చెరకు రైతుల ఆందోళనలు

ప్రధాని మోదీకి కర్ణాటక సీఎం డీకే లేఖ!



ములుగు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కమిటీ ప్రకటన..

- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మారం సుమన్ రెడ్డి..
- యువ నాయకులతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి..



ములుగు, అక్టోబర్ 19:.(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మారం సుమన్ రెడ్డి నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా అంగోతు వంశీ, హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మల్లెల రణధీర్, ప్రధాన కార్యదర్శులుగా జంగం భానుచందర్, కాసర్ల రాజు, కార్యదర్శులుగా కృణదీపక్, బండి రమేష్, అన్వేష్ ఎంపికయ్యారు. అధికార ప్రతినిధులుగా పాక భాస్కర్, బొమ్మగాని ప్రభు, ప్రచార కార్యదర్శిగా నాలి అనిల్ కుమార్, కోశాధికారులుగా ఘంటా సాయి రెడ్డి, చంటి, కమిటీ సభ్యులుగా బరిగల నరేష్, రేగా సాగర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్‌తో పాటు జిల్లా, నియోజకవర్గ, బ్లాక్, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జంపన్న వాగులో మూగబోయిన బతుకమ్మ..

- నీరు లేక తీవ్ర నిరాశకు గురైన మహిళలు..



ఏటూరు నాగారం. ములుగు జిల్లా. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నగరం మండల కేంద్రంలోని సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రామాలయం. బొడ్రాయి. బస్టాండ్‌తో పాటు పలు ప్రాంతాల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుక మ్మలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిమజ్జనం కోసం దగ్గరలో ఉన్న జంపన్న వాగు కు చేరుకోగా అక్కడ నీరు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇక చేసేదేమీ లేక ఇసుకలోనే బతుకమ్మలను వదలి మహిళలు వెనుతిరిగారు. వాగులో నీరు లేకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు..

ఘనంగా బతుకమ్మ సంబరాలు..

- సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళకు విజేతలుగా గుర్తించి చీరలు బహుమతులుగా పంపిణీ.
- ముఖ్య అతిథిగా హాజరైన గ్రామపంచాయతీ సర్పంచ్ - మొగిలిపల్లి రవీందర్..





తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 19 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ ఆడబిడ్డలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలి పెల్లి రవీందర్ సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొని లింగాల బోటి లింగాల కొడిశాల వడ్డీ గూడెం లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళల విజేతలకు చీరలు బహుమతులుగా ఆడబిడ్డలకు . సర్పంచ్ మొగిలి పెల్లి రవీందర్ పంచాయతీ కార్యదర్శి మోడం రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చాపల సురేష్ కోరం రంజిత్ కుమార్ ఓకే ప్రకాష్ పూసం స్వరూప మంకిడి నాగేశ్వరావు మంకిడి జగన్ పోలే బోయిన అనురాధ వివిధ గ్రామాల నుంచి గ్రామస్తులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

భద్రాచలం ఐటీడీఏ పీఓపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి.. హైడ్రా తరహాలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి
- త్వరలో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం: జీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయిదొర

వెంకటాపురం, అక్టోబర్ 19 (సూర్యోదయ వార్త)

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయిదొర డిమాండ్ చేశారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఆయనపై చర్యలు తీసుకోవాలని త్వరలో గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపురం కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో సోమవారం తాటి రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన జీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాయిదొర మాట్లాడారు. ఐదో షెడ్యూల్ ప్రాంతమైన భద్రాచలం ఐటీడీఏ ఎదుట ఉన్న హెలిప్యాడ్ ప్రాంతంలోని సర్వే నంబర్ 83లో సుమారు ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజనేతరుడు ఆక్రమించి, 1/70 చట్టానికి విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపించారు. విలువైన ఆ



భూమిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భూమి పరిరక్షణ కోసం జీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు సోంది వీరయ్య ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ఎదుట ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నా అధికారులు స్పందించ కపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రశ్నించారు. గిరిజనుల భూ సమస్యలను పరిష్కరించకుండా, ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.

ఎమ్మెల్యే మౌనంపై ప్రశ్నలు

గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం దీక్షలు కొన సాగుతున్నప్పటికీ స్థానిక గిరిజన ఎమ్మెల్యే స్పంది ంచక పోవడం విచారకరమని సాయిదొర అన్నారు. గిరిజన చట్టాల అమలుపై ఎమ్మెల్యే తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ ద్వారా పదవిలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు గిరిజనుల హక్కుల పరిరక్షణకు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై 1/70 చట్టంలోని సంబంధిత నిబంధనలతో పాటు 6ఏ, 6బీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఐటీడీఏ గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సంస్థ అని, గిరిజనేతరుల ప్రయోజనాలకు ప్రాధా న్యం ఇచ్చేందుకు కాదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో హైడ్రా ద్వారా అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న ప్రభుత్వం, అంతకంటే ప్రాధాన్యమైన 1/70 చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో ఎందుకు పటిష్టంగా అమలు చేయడం లేదని సాయిదొర ప్రశ్నించారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టి, అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు హైడ్రా తరహా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి భూమిని స్వాధీనం చేసుకోకపోతే జీఎస్పీ ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమాలు చేపడతామని హెచ్చ రించారు. భద్రాచలం ఐటీడీఏ పీఓపై చర్యలు తీసుకో వాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమా వేశంలో తాటి రాజేష్, తాటి భీమయ్య, లక్ష్మయ్య, రాజు, మహేష్, సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

కందకట్ల పుష్ప మృతికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు నివాళి..

- పుష్ప కుటుంబానికి అండగా ఉంటామని భరోసా..
- కుటుంబ సభ్యులకు పరామర్శ

ఏటూరునాగారం ములుగు జిల్లా.అక్టోబర్ 19:
(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఏటూరునాగారం మండలకేంద్రంలోని కందకట్ల వేణు, శ్రీనుల మాతృమూర్తి కందకట్ల పుష్ప గుండెపోటు తో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే పుష్ప నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం



మాతృమూర్తిని కోల్పోయి విషాదంలో ఉన్న వేణు, శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పుష్ప మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్,



కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండీ వలీ బాబా, తాడూరి రఘు, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, దడిగల సమ్మయ్య, సప్పిడి రామ్ నర్సయ్య, బాస పుల్లయ్య, జాడి బోజరావు, కాళ్ల రామకృష్ణ, బాస శరత్, బట్టు రమేష్, కొండాయి చిన్ని, ఎస్.కె. బాబా, ఎర్రల సారయ్య తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

వెంకటాపురంలో కొనసాగుతున్న విపిఎల్. సీజన్ 3 క్రికెట్ పోటీలు..

సేవ్ టు నో డ్రగ్ నినాదంతో దూసుకెళ్తున్న విపిఎల్ సీజన్ 3
వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త.)

దసరా మహోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కాఫెడ్ మైదానంలో నిర్వ హిస్తున్న వెంకటాపురం క్రికెట్ అసోసియేషన్ వి సి ఏ వెంకటాపురం ప్రీమియర్ లీగ్ సీజన్ 03 లో భాగంగా తొమ్మిదవరోజు కొనసాగుతున్న క్రికెట్ టోర్నీ సేవ్ టు నో డ్రగ్ అనే నినాదంతో దూసుకు వెళ్తున్న విపిఎల్ సీజన్.3 మహాలక్ష్మి 11 వర్సెస్ దుర్గమ్మ 11 మధ్య జరిగిన మ్యాచ్లో ముందుగా టాస్ గెలిచి దుర్గమ్మ 11 ఫీల్డింగ్ ఎంచుకోగా.మొదట బ్యాటింగ్ చేసిన మహాలక్ష్మి 11 నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 112 పరుగులు చేసింది. సెకండ్ బ్యాటింగ్ దిగిన దుర్గమ్మ11 10 ఓవర్లలోనే 68 పరుగులు చేసి 10 వికెట్లు కోల్పోయింది. 44 పరుగులు తేడాతో మహాలక్ష్మి 11 విజయం సాధించింది.ఈ మ్యాచ్లో ఉత్తమ ప్రతిభ ను కనబరిచిన వంశి కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వడం



జరిగింది. సాయి చేయూత సోల్జర్స్ వర్సెస్ టీచర్స్ లెవెల్ జరిగిన మ్యాచ్లో ముందుగా టాస్ గెలిచి సాయి చేయూత సోల్జర్స్ ఫీల్డింగ్ ఎంచుకున్న ది..మొదట బ్యాటింగ్ చేసిన టీచర్స్ ఎ లెవెల్ నిర్ణీత 10 ఓవర్స్లో 117 అ పరుగులు చేసింది. 4 వికెట్లు కోల్పోవడం జరిగింది.. సెకండ్ బ్యాటింగ్ దిగిన సాయి చేయూత సోల్జర్స్ మ్యాచ్లో 8.5 ఓవర్స్లోనే 4 వికెట్లు కోల్పోయి 118 చేసి విజయం సాధించింది.ఈ మ్యాచ్లో అద్భుతమైన బ్యాటింగ్ చేసి 16 బంతులలో ఐదు ఫోర్లు ఐదు సిక్స్ ల తో 54 పరుగులు చేసి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కుడుముల వంశీ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా ఇవ్వడం జరిగింది. మహాలక్ష్మి11 వర్సెస్ సూర్య కొంగాల కింగ్స్ జరిగిన మ్యాచ్లో సూర్య కొంగల కింగ్స్ 11 టాస్ గెలిచి బౌలింగ్ చేయడం జరిగింది.మొదట బ్యాటింగ్ దిగిన మహాలక్ష్మి లెవెల్ నిర్ణయిత 8.5 ఓవర్లో 10 వికెట్ల నష్టానికి 41 పరుగులు చేసింది.సెకండ్ బ్యాటింగ్ దిగిన సూర్య కొంగాల కింగ్స్ మ్యాచ్లో 5.0 ఓవర్స్లో 44 పరుగులు చేసి 5 వికెట్లు కోల్పోయి సూర్య కొంగల కింగ్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కోటికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వడం జరిగింది.

వీపిఎల్ సీజన్ 3 టోర్నీ హైలెట్స్

ఉత్తమ ప్రదర్శన కనబరిచిన సాయి చేయూత సోల్జర్స్ ప్లేయర్ కుడుముల వంశి కి టాస్ ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ పేర్ల కృష్ణ బాబుగారి చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇచ్చి సత్కరించారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి అవసరమైన వస్తువుల అందజేత..!

- సిబ్బందికి అండగా నిలిచిన గుమ్మడిదొడ్డి సర్పంచ్ - బోధెబోయిన భరత్ కుమార్..

వాజేడు, అక్టోబర్ 19 (సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ సిబ్బందికి అవసరమైన వస్తువులను సోమవారం గ్రామపంచాయతీలో ఉచితంగా గుమ్మడి దొడ్డి గ్రామ సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ అందజేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి అవసరమైన



వస్తువులను అందించి వారికి అండగా నిలవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరోబార్ కొండయ్యతో పాటు భాస్కర్, రఘుపతి, శివాజీ, వార్డు మెంబర్ కుమారి పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అవసరాలను గుర్తించి వారికి సహాయం అందిస్తున్న సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్‌కు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు సిబ్బంది సంక్షేమానికి కూడా ప్రాధాన్యతనిస్తూ సహకారం అందించడం అభినంద నీయమని వారు పేర్కొన్నారు...

రాంపురంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

వాజేడు, ములుగు జిల్లా అక్టోబర్ 19 (సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండలం రాంపురం గ్రామంలో బతుకమ్మ పండుగ సంబరాలు అత్యంత వైభవంగా . . గ్రామంలోని మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ గ్రామంలో పండుగ సందడి నెలకొల్పారు.ఈ వేడుకల్లో టేకుల కృష్ణవేణి, బొల్లే లోకేశ్వరి, బొల్లే స్పందన, బొల్లే పార్వతి, కొప్పుల కల్పన, డార్ర అక్షిత, తోట ధనలక్ష్మి, రోడ్డ సత్యమ్మ, ఎర్రావుల



రవణక్క, అంగాల ఉష, డార్ర కాంతతో పాటు గ్రామంలోని మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామస్తులంతా కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవడంతో రాంపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది...



రావణా సురుడి దిష్టిబొమ్మ దహనం నిలిపివేయాలని డిమాండ్

మంగపేట ఆదివాసి ప్రజా సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్..



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండలంలోని దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రావణాసురుడి దిష్టిబొమ్మను దహనం చేయడం నిలిపివేయాలని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ ఆదివాసి గోండు సమాజంలో కొన్ని రాజ్యాలను పాలించిన ఆదివాసులను ఆదివాసి వీరులను రాజులను రాక్షసులుగా చిత్రీకరించడం చాలా బాధాకరంగా ఉందని ఆదివాసి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రావణాసురుడు తమ దృష్టిలో రాక్షసుడు కాదని, గొప్ప రాజు, వీరుడు, మా ఆదివాసి పూర్వీకుడని మిము విశ్వసిస్తున్నాం.పూర్వం ఆదివాసులు అనేక ప్రాంతాల్లో రాజ్యాలను పరిపాలించి, తమదైన సంస్కృతి, సంప్రదాయాలు, పాలనా వ్యవస్థలను అభివృద్ధి చేసుకున్న చరిత్ర కలిగి ఉన్నారు. ఆదివాసి గోండు సమాజంలోని కొన్ని సంప్రదాయాల్లో రావణుడిని తమ పూర్వీకుడిగా, గౌరవనీయమైన వ్యక్తిగా ఆరాధిస్తారు.దసరా సందర్భంగా రావణుడిని రాక్షసుడిగా చిత్రీకరించి దహనం చేయడం తమ పూర్వీకుడిని అవమానించినట్లుగా భావిస్తున్నామని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక సమాజం ఆరాధించే వ్యక్తిని మరో సమాజం దుష్టుడిగా భావించే ఇతిహాస కథనాలు ఉన్నప్పుడు, భిన్నమైన సాంస్కృతిక విశ్వాసాలను గౌరవించాలని కోరుతు రేపు దసరా పండుగ సందర్భంగా మంగపేట మండలంలో రావణ దహనానికి వ్యతిరేకంగా జరగబోయే నిరసన కార్యక్రమానికి మండలంలోని ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు ఎట్టి సారయ్య దొర, తాటి నాగరాజు, తోలేం సుధాకర్,తోలేం రామకృష్ణ, కొమరం రవి, కోరెం మొగిలి, జిగట శ్రీను, సోలం సాయిబాబు, పాయం వికాస్, గుమ్మడి సారయ్య,చందా రమేష్,తోలేం వెంకన్న, ఈసం కృష్ణ, అన్నే బోయిన నరేందర్, సున్నం మధు, పూనెం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు,..

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న -బడే నాగజ్యోతి..



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మంగపేట మండలంలోని బోర్ నర్సాపూర్ గ్రామాల్లో మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడపడుచులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా నిర్వహించి, ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారని గుర్తుచేశారు. ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళా మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టకపోవడంపై ఆమె విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, నర్సాపూర్ బోర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

నీరు లేక వెలవెలబోతున్న బొగత జలపాతం..!



వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి గ్రామ సమీపంలో ఉన్న పర్యాటక ప్రాంతమైన బొగత జలపాతం నీటి ప్రవాహం తగ్గడంతో వేల వెలబోతుంది. గుట్టల పైనుంచి నీరు సన్నని దారుల ప్రవహిస్తుండడంతో పర్యాటకులు నిరాశ చెందుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు సమీపంలోనే స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడుతూ సంతృప్తి చెందుతున్నారు. రానున్న రోజుల్లో జలపాతం లో నీటి ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉంది.



గంగ ఒడికి చేరిన గౌరమ్మ తల్లి..!

- బొల్లెపల్లిలో ఘనంగా పూల పండగ..!
- రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు సందడి.
- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ..

తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పూల పండగను ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ములుగు జిల్లా తాడ్వాయి మండలం బొల్లెపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక వాతా వరణంలో ఘనంగా జరిగాయి. పండగ చివరి రోజు కావడంతో గ్రామంలోనే ప్రతి ఇల్లు పండగ శోభ ను సంతరించుకుంది. బొల్లెపల్లి గ్రామ బతుకమ్మల గ ద్దెల వద్దకు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంగణమంతా రంగుల మాయమైంది. రంగురంగుల పూలతో అలంకరణ ప్రత్యేక పూజలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ తొమ్మిది రోజుల వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. మహిళలు ఉదయం నుంచే తంగేడు. చామంతి. బంతి. గులాబి. గునుగు పూలతో నానా రకాల పకృతి సిద్ధమైన



పువ్వులతో ఎంతో ముచ్చటగా పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళల్లో సాంప్రదాయ దుస్తులు ధరించి ఈ రంగు రంగుల బతుకమ్మలను గ ద్దెల వద్దకు చేర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కొలహలంగా బతుకమ్మల చుట్టూ మహిళలంతా వలయంగా చేరి జానపద బతుకమ్మ పాటలతో ప్రాంగణాన్ని హోరోత్తించారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలు సద్దుల బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. రాత్రంతా బతుకమ్మ పాటలతో సన్నాయి మేళ తో నృత్యాలు చేస్తూ సందడి చేస్తారు. తెల్లవారుజామున గ్రామ సమీపంలో ఉన్న వాగు దగ్గరకు బతుకమ్మలను తీసుకెళ్లి



ఒకచోట బతుకమ్మలను పెట్టి ఐదుగురు మహిళలు దగ్గరలో ఉన్న మట్టిని తీసుకొచ్చి గౌరమ్మ తల్లిని చేస్తారు . అనంతరం గౌరమ్మ తల్లి వద్ద కొబ్బరికాయలు కొట్టి చల్లంగా వెళ్ళిరా తల్లి అంటూ బతుకమ్మను గంగ ఒడికి చేరుస్తారు . అనంతరం వీరి వెంట తెచ్చుకున్న పప్పు పలారాలను ఒకరికి ఒకరు పంచిపెట్టుకొని వాడిని స్వీకరిస్తారు. చిన్నలు పెద్దలు అందరూ కలిసి వాగు వద్ద సందడి చేశారు..

నేడు చరిత్రాత్మక రావణ వధ మహోత్సవం

26 ఏళ్ల ఘన చరిత్రకు నిలువెత్తు నిదర్శనం...

ములుగు అక్టోబర్ 19(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఉమ్మడి వరంగల్ జిల్లా గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేడుక, ములుగు ఖ్యాతిని దశదిశలా చాటుతున్న రావణ వధ మహోత్సవానికి నేడు (మంగళవారం) ములుగు జిల్లా కేంద్రం ముస్తాబైంది. సాధన స్కూల్ ఎదుట సాయంత్రం 6 గంటలకు అంగరంగ వైభవంగా జరగనున్న ఈ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది.

అపూర్వ ఘన చరిత్ర:.

2001లో ములుగు జూనియర్ కళాశాలలో ఒక చిన్న సంకల్పంగా మొదలైన ఈ మహా యజ్ఞం, నేడు 26 ఏళ్ల ఘన చరిత్రతో వటవృక్షంగా ఎదిగింది. గత 25 సంవత్సరాలుగా ఏ ఒక్క సంవత్సరం ఆగకుండా నిర్విరామంగా సాగుతున్న ఈ సంప్రదాయం ములుగు గడ్డ మీద సనాతన ధర్మ పరిరక్షణకు నిలువెత్తు నిదర్శనం. రాజకీయాలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా సెలబ్రిటీలు, వ్యాపారులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, యువత అందరినీ ఒకే తాటిపై నడిపిస్తూ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

హిందూ ఐక్యతకు వేదిక:..

హిందూ పండుగల పరమార్థమే పదిమందిని కలపడం. ఆ స్ఫూర్తితోనే ఈ రావణ వధ కార్యక్రమం వేలాది మందిని ఒకే చోట చేర్చి, ఆనందోత్సవాల మధ్య,



కోలాహలంగా పండుగ వాతావరణాన్ని తీసుకువస్తోంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, భావితరాలకు ధర్మాన్ని అందించాలనే ఉన్నత ఆశయంతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారు..

ప్రముఖుల రాకతో కళ:.

ఈ చారిత్రక వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ములుగు ముద్దుబిడ్డ డాక్టర్ దనసరి అనసూయ సీతక్క , జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ల ను ఘనంగా ఆహ్వానించామని నిర్వాహకులు తెలిపారు. వారి రాకతో ఈ వేడుకకు మరింత వన్నె వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పకడ్బందీ ఏర్పాట్లు

భక్తుల సౌకర్యార్థం భారీ వేదిక, విద్యుత్ కాంతుల అలంకరణ, విశాలమైన పార్కింగ్ స్థలం, వేలాది మంది కూర్చొని వీక్షించేందుకు గ్యాలరీ, స్వచ్ఛమైన తాగునీటి



సౌకర్యం వంటి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు..

ఉత్సవ కమిటీ,

ధర్మ జాగరణ సమితి అధ్యక్షుడు, ఈ మహోత్సవ సారథి గంద్రకోట కుమార్ మాట్లాడుతూ.. "ఈ కార్యక్రమం ఏ ఒక్క వ్యక్తిది కాదు, మనందరిది. ములుగు ప్రజలందరిది. ఇది మన సంస్కృతి, మన వారసత్వం. ప్రతి ఒక్కరూ ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా, మానవత్వంతో, ఒకరిపట్ల ఒకరు ఆదరాభిమానాలతో, గౌరవంతో మెలగుతూ ఈ కార్యక్రమాన్ని తిలకించాలి. క్షేమంగా వచ్చి, ఆనందంగా చూసి, క్షేమంగా మీ గమ్యస్థానాలకు చేరుకోవాలి. గత పది రోజులుగా నిద్రాహారాలు మాని ఈ కార్యక్రమ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకు, దాతకు, శ్రేయోభిలాషికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అని భావోద్వేగంగా కోరారు..

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తును వెంటనే పరిష్కరించాలి

ములుగు జిల్లా అదనపు కలెక్టర్- సిహెచ్. మహేందర్ జి.

ములుగు. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఏ దశలోనూ నిర్లక్ష్యం వహించవద్దని, తీసుకున్న చర్యలు, అర్జీల పరిష్కార స్థితిని ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేయాలని స్పష్టం చేశారు.సోమవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి, ప్రజా దర్బార్, గిరిజన దర్బార్‌తో పాటు మండల, డివిజన్,



జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు, ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలని సూచించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజావాణి



కార్యక్రమంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, గత ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార స్థితిని, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పరిష్కారం కావాల్సిన అంశాలపై సమీక్షించి, సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 2, ఇతర శాఖలకు సంబంధించి 2 చొప్పున మొత్తం 4 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అది కారులు, సంబంధిత శాఖల అధికారులు ు పాల్గొన్నారు...

రమణక్కపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

ఆటపాటలతో సందడి చేసిన మహిళలు. చిన్నారులు..

మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త)

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పూల పండగకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక వాతావ రణం లో ఘనంగా జరిగాయి. పండగ చివరి రోజు కావడంతో గ్రామంలోనే ప్రతి ఇల్లు పండుగ శోభ ను సంతరించుకుంది.. బతుకమ్మ గ ద్దెల వద్దకు మహిళలు. యువకులు. పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. రంగురంగుల పూలతో అలంకరణ ప్రత్యేక పూజలు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ తొమ్మిది రోజుల వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. మహిళలు ఉదయం నుంచే తంగేడు. చామంతి. బంతి. టేకు పూలు. గునుగు పూలు. నాన రకాల ప్రకృతి సిద్ధమైన పూలతో ఎంతో ముచ్చటగా పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళల్లో సంప్రదాయ దుస్తులు ధరించి ఈ రంగు రంగుల బతుకమ్మలను గ ద్దల వద్ద కొలువు తీర్చి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రంతా ఆటపాటలతో మహిళలు. యువత. చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దగ్గరలో ఉన్న వాగులో బతుకమ్మలను నిమజ్జన



కార్యక్రమం చేపట్టారు.

సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్



సౌదీ అరేబియాలో భద్రతాపరమైన ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు జారీ చేసింది. సౌదీ ప్రభుత్వం జారీచేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని భారతీయులకు సూచించింది. ప్రమాదం తొలగిపోయేవరకు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని కిటికీలు, అద్దాలు, బాల్కనీలకు దూరంగా సురక్షితమైన గదుల్లోనే ఉండాలని పేర్కొంది. మక్కా, మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్సుల్లో అత్యవసర సహాయం కోసం '911' నంబర్‌కు, మిగతా ప్రాంతాల వారు '998' నంబర్‌కు కాల్ చేయాలని భారత ఎంబసీ సూచించింది. ముఖ్యంగా దాడికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని భారత ఎంబసీ హెచ్చరించింది.

సౌదీ అధికారులు అత్యవసర హెచ్చరికల కోసం జాతీయ ముందస్తు హెచ్చరిక వేదిక ద్వారా జారీ చేస్తున్న తాజా మార్గదర్శకాలను గమనించాలని, వాటిని తప్పనిసరిగా పాటించాలని ఆదివారం సూచించింది. అత్యవసర హెచ్చరికలు అందినప్పుడు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని సౌదీ అధికారులు సూచించారు. ప్రమాదం తొలగిపోయే వరకు భవనంలోని సురక్షిత ప్రాంతానికి వెంటనే వెళ్లాలని, వీలైతే కిటికీలకు దూరంగా ఉన్న లోపలి గదిలో ఉండాలని తెలిపారు. ప్రమాదం ముగిసే వరకు ఇళ్లను లేదా భవనాలను విడిచి బయటకు రావద్దని, బహిరంగ ప్రదేశాలు, కిటికీలు, అద్దాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్కనీలు, భవనాల పైకప్పులపై నిలబడకూడదని స్పష్టం చేశారు.

బయట ఉంటే ఏం చేయాలి?

హెచ్చరికలు వచ్చిన సమయంలో బయట ఉన్నవారు సమీపంలోని భవనంలోకి వెళ్లాలని లేదా బలమైన రక్షణ కల్పించే గోడ వంటి నిర్మాణం వెనుక ఆశ్రయం పొందాలని సూచించారు. జనసమూహాలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ఘటనలకు సంబంధించిన ఫొటోలు తీయడం మానుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వాహనం నడుపుతున్న సమయంలో అత్యవసర హెచ్చరిక అందితే వంతెనలు, ఎత్తైన భవనాలకు దూరంగా రహదారి పక్కన వాహనాన్ని నిలిపివేయాలని సూచించారు. అధికారుల నుంచి తదుపరి సమాచారం వచ్చే వరకు వారి సూచనలను పాటించాలని తెలిపారు.

అత్యవసర నంబర్లు ఇవే

ప్రమాదం లేదా ముప్పు ఎదురైనప్పుడు సౌదీ అరేబియాలోని మక్కా మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్స్ ప్రాంతాల్లో 911 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మిగతా ప్రాంతాల్లో అత్యవసర సహాయం కోసం 998 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారిక మార్గాల ద్వారా వెలువడే ప్రకటనలు, సూచనలను మాత్రమే అనుసరించాలని భారత రాయబార కార్యాలయం భారతీయులకు విజ్ఞప్తి చేసింది.

రియాద్ విమానాశ్రయంపై దాడితో ఆందోళనలు

యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్న నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అక్టోబర్ 10న రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన ప్రాణాంతక దాడిలో ఓ భారతీయుడు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనతో భారత రాయబార కార్యాలయం మరోసారి భద్రతా సూచనలు జారీ చేసింది.

హూతీలకు సౌదీ హెచ్చరిక

మరోవైపు తమ విమానాశ్రయాలతోపాటు ఓడరేవులు, చమురుకేంద్రాలు, పౌర సదుపాయాలపై తక్షణమే దాడులు నిలిపివేయాలని హూతీ రెబల్స్‌కు సౌదీ హెచ్చరిక చేసింది. రియాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి అధికార ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కీ అల్-మల్కీ ఈ మేరకు హెచ్చరిక చేశారు. అభా, నజ్రాన్, జాజాన్ విమానాశ్రయాలపై హూతీలు చేసిన దాడుల వీడియోలను మీడియా ముందు ప్రదర్శించారు. సౌదీలోని విమానాశ్రయాలపై జరిగిన వరుస దాడుల్లో 19మంది ప్రాణాలు కోల్పోగా, 364మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. యెమెన్ పౌరులకు హాని జరగకుండా హూతీల సైనిక స్థావరాలనే తమ బలగాలు దాడులు చేస్తున్నట్లు సౌదీ కూటమి మేజర్ జనరల్ తెలిపారు.

ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు



ఓట్లచోరీకి పాల్పడుతున్న ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేశ్ కుమార్ త్వరలోనే చట్టం ముందు నిలవాల్సి వస్తుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. వారు తమ తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోయ్ రభోన్ యాత్రలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి 2కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన రాహుల్ జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరీకి పాల్పడుతుంటే మోదీ, అమిత్ షా ఆయనకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదని రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. "ఓటు చోరీ విషయంలో ఇక ఎలాంటి సందేహాలకు తావులేదు. మోదీ తెరవెనుక ప్రణాళికలు రచిస్తే, అమిత్ షా వాటిని నిర్వహిస్తున్నారు. సీఈసీ అమలు చేస్తున్నారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ మా నుంచి తప్పించుకోలేరు. రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. నాపై 45కు పైగా పరువునష్టం కేసులు ఉన్నాయి. వాటిలో మోదీ, అమిత్ షాలకు సంబంధించిన వ్యక్తులు దాఖలు చేసిన కేసులే ఉన్నాయి. అయితే, ప్రధానమంత్రి ఓటు చోరీకి పాల్పడ్డారని నా ఆరోపణపై ఇప్పటివరకు కేసు నమోదు కాలేదు. ఈ అంశంపై కేసు పెడితే అది పూర్తిస్థాయి న్యాయపరమైన వ్యవహారంగా మారుతుందనే భయంతోనే వెనుకడుగు వేస్తున్నారు. మధ్యప్రదేశ్, హరియాణా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బంగాల్?, అసోంలలో ఓటు చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించాం. ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించడం, అధికార పార్టీకి అనుకూలంగా ఓట్లు చేర్చారు. ఓటర్లను ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మార్చారు. ఇతర రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకురావడం వంటి అక్రమాలు జరిగాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మాపై ఉంది"

'అదానీ, అంబానీలకు ప్రయోజనాలు'

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని రాహుల్ ఆరోపించారు. గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీలకు మేలు చేకూర్చేలా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, భూములు, ఇతర ఆర్థిక అవకాశాలను కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రతిఫలంగా ఆయా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వానికి ప్రచారం కల్పిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కొందరు బిలియనీర్లకు డబ్బు, కాంట్రాక్టులు, భూములు అందిస్తూ, వారి ద్వారా రాజకీయ ప్రచార ప్రయోజనాలు పొందుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రభుత్వ వ్యవస్థ పనిచేస్తున్న తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు.

'గోవాలో భూములు లాక్కుంటున్నారు'

గోవాలో రైతులు, పేదలకు చెందిన భూములను ప్రభుత్వం లాక్కొని బయటి వ్యక్తులకు అప్పగిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రాంతీయ మాస్టర్ ప్లాన్ రద్దు నేపథ్యంలో ప్రభుత్వానికి సన్నిహితులైన వారికి భూములు కట్టబెట్టే పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. రాష్ట్ర సహజ సంపద, సాంస్కృతిక వారసత్వాన్ని ఆర్థిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో అత్యధిక నిరుద్యోగం ఉన్న రాష్ట్రంగా గోవా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉద్యోగ కల్పన వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. గతంలో నరేంద్ర మోదీ హయాంలో గుజరాత్ నమూనా గురించి మాట్లాడేవారని, ఇప్పుడు గోవాలో అవినీతి నమూనా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు

'యువతను వెలివేసే వ్యవస్థ'

దేశంలోని విద్యా వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. డబ్బు అధికారం లేనివారిని, ఆంగ్లంలో మాట్లాడలేని వారిని ప్రస్తుత వ్యవస్థ పక్కన పెడుతోందని విద్యార్థులతో తన సంభాషణకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లక్షలాది మంది భారతీయ యువతకు విద్యా అవకాశాలు దక్కకుండా చేసే విధానాన్ని విద్యా వ్యవస్థగా పిలవలేమని వ్యాఖ్యానించారు.

మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?



రుతుక్రమ ఆరోగ్యాన్ని (బహిష్టు పరిశుభ్రత) ప్రాథమిక హక్కులో భాగంగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు స్పందించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం కోరినప్పటికీ ఇప్పటివరకు అవసరమైన వివరాలు అందించకపోవడంపై ప్రశ్నించింది. తదుపరి విచారణ నాటికి కూడా స్పందించకపోతే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 13న ఈ అంశంపై విచారించింది. బహిష్టు ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక హక్కు తీర్పు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుందని ధర్మాసనం గుర్తుచేసింది. రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యం కూడా ఈ హక్కులో భాగమని సుప్రీం కోర్టు ఇప్పటికే ప్రకటించిందని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో తీర్పులో ప్రస్తావించిన లోపాల్ని పరిశీలించి, వాటిపై తీసుకున్న చర్యల వివరాల్ని తదుపరి విచారణకు సమర్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించినట్లు బెంచ్ గుర్తుచేసింది. అయినా కేంద్రం కోరిన సమాచారం ఇవ్వకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు తీర్పులో చెప్పిన అంశాలు కేవలం కాగితాలపైనే ఉంటే, ఈ ప్రాథమిక హక్కును కేంద్రం, రాష్ట్రాలు ఎలా అమలు చేస్తాయని ప్రశ్నించింది.

తీర్పు ప్రాముఖ్యతను అర్థం చేసుకోండి- డిసెంబర్ 14 డెడ్‌లైన్

కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి- ఈ అంశాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని, తీర్పు అమలు తీరుపై వివరాలు ఇవ్వాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్ని కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు స్పందన రాలేదని ఆమె కోర్టుకు వివరించారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం- కేంద్రం కోరినా రాష్ట్రాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ తీర్పు ప్రాముఖ్యతను గుర్తించాయని భావిస్తున్నట్లు తెలిపిన ధర్మాసనం- ఆయా రాష్ట్రాలు తీసుకున్న చర్యలకు లిఖితపూర్వక వివరాలు సేకరించాలని కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ సమయంలోనూ కొన్ని రాష్ట్రాలైనా స్పందించలేదని కేంద్రం చెబితే, సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. చివరిసారిగా అవకాశం ఇస్తూ కేసు విచారణను డిసెంబర్ 14 కు వాయిదా వేసింది. 'మేం తీర్పులో చెప్పిన విషయాలు కేవలం కాగితాలకే పరిమితమైతే, కేంద్రం, రాష్ట్రాలు ఈ ప్రాథమిక హక్కును చిన్నారి బాలికలకు ఎలా అందిస్తాయి? సుదూర ప్రాంతాల్లో రుతుస్రావ పరిశుభ్రత సదుపాయాలు లేక చదువుకు దూరమవుతున్న వేలాది మంది బాలికల సంక్షేమం కోసం ఈ తీర్పు ఇచ్చామని గుర్తించాలి.' అని సుప్రీంకోర్టు తెలిపింది.

పాఠశాలల్లో బాలికల సమస్యలపై దృష్టి

రుతుక్రమ పరిశుభ్రత సమస్యల కారణంగా, సరైన సదుపాయాలు లేనందున ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని బాలికలు చదువును మధ్యలోనే మానేస్తున్నారని సుప్రీం కోర్టు పేర్కొంది. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడటమే తీర్పు ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో పాఠశాలల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా ఉండే మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయనే దానితో పాటు, అవి సరిగా ఉన్నాయా లేదా అనే అంశంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది. ఇంకా మరుగుదొడ్లకు నీటి సౌకర్యం సరిగా ఉందా లేదా, బాలికలకు ప్రైవసీ, సులభంగా అక్కడికి చేరుకునే సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో బాలబాలికలకు విడివిడిగా నీటి సదుపాయం కలిగిన 30458 మరుగుదొడ్లను ఇప్పటికే నిర్మించామని కేంద్ర ప్రభుత్వం గతంలోనే అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేసింది. ఇంకా 4236 మరుగుదొడ్ల నిర్మాణం తుది దశలో ఉందని పేర్కొంది. ఇక అంతకుముందు ఈ ఏడాది జనవరి 30న కీలక తీర్పులో కూడా సుప్రీం కోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు అన్నింట్లోనూ నీటి సౌకర్యంతో కూడిన, వేర్వేరు మరుగుదొడ్లు ఉండాలని స్పష్టం చేసింది. అలానే ప్రతి పాఠశాలలో బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్లను ఉచితంగా అందించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వీటి అమలు తీరుపైనే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వివరాలు కోరింది.

ఓడా వాడలో దసరా ఉత్సవాలకు రోడ్డు పనులు పూర్తి..!



ఏటూరు నాగారం అక్టోబర్ 19(సూర్యదేవా వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ఓడా వాడ లో దసరా ఉత్సవాలు రావణాసుర వధ నిర్వహించే ప్రాంతానికి రోడ్డు పనులు పూర్తయ్యాయి. గతంలో ఈ ప్రాంతం పూర్తిగా బురదమయంగా ఉండడంతో వాహనాల రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవని స్థానికులు తెలిపారు.. సర్పంచ్. కాకులమర్రి శ్రీలత చొరవతో రోడ్డు ఏర్పాటు చేయడంతో ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయని ఏటూరు నాగారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

రంగురంగుల పూల పండగ . బతుకమ్మ...!..

- చిరుతపల్లి. చినగంగారం. బర్లగూడెం.

పలు గ్రామాల్లో పండగ సంబరాలు.

- సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా ఈ బతుకమ్మ వేడుకలు.
- భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు పూజలు చేసిన మహిళలు..



వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 19(సూర్యోదయ వార్త.)



తెలంగాణ ఆడపడుచులకు ఆత్మీయతకు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మలు ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చిరుతపల్లి. చిన గంగారం. బర్లగూడెం . గ్రామాల్లో మహిళా మణులు అత్యంత ఉత్సవంగా పూల పండగను జరుపుకున్నారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేసిన మహిళలు చివరి రోజుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచే తంగేడు. చామంతి. బంతి. టేకు పూలు. గునుగు పూలు. అల్లి పూలు . నానా రకాల పకృతి సిద్ధమైన పూలతో ఎంతో ముచ్చటగా రంగురంగుల పూలను సేకరించి పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళల్లో సంప్రదాయ దుస్తులు వివరించి ఈ రంగు రంగుల బతుకమ్మలతో గ ద్దెల వద్దకు కొలువు తీర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రంతా ఆటపాటలతో మహిళలు. యువత చిన్నారులు. అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెల్లవారుజామున గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ మహిళలు గౌరమ్మ గ ద్దెను ఏర్పాటుచేసి పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి గౌరమ్మను పూజిస్తారు. అనంతరం రంగు రంగులు పూలతో పేర్చిన బతుకమ్మలను చెరువులోకి వదులుతూ చల్లగా వెళ్ళిరా బతుకమ్మ మళ్లీ ఎప్పుడు వస్తావు బతుకమ్మ అంటూ పాటలు పాడి బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు.. అనంతరం పిల్లలు పెద్దలు తమ వెంట తీసుకువచ్చిన పప్పు పలారాలను . ఒకరికొకరు పంచుకొని వాటిని స్వీకరిస్తారు. ఈ పండుగతో పలు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది .

గోవిందరావుపేటలో బతుకమ్మ సంబరాలు..

ఆటపాటలతో సందడి చేసిన మహిళలు.



గోవిందరావుపేట. ములుగు జిల్లా అక్టోబర్ 19
(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా గోవిందరావుపేట గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు రంగురంగుల పూలను తంగేడు. బంతి. చామంతి. టేకు పూలు . గునుగు పూలు. అల్లిపూలు సేకరించి పకృతి సిద్ధమైన పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ దుస్తులను ధరించి పెద్ద పెద్ద బతుకమ్మలను నెత్తిన పెట్టుకొని గ ద్దెల వద్దకు వచ్చి భక్తిశద్ధలతో పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను దగ్గరలో ఉన్న వాగులో నిమజ్జనం కోసం బతుకమ్మలను మహిళల సన్నాయి మేళాలతో నృత్యాలు చేస్తూ సందడిగా నిమజ్జన ప్రాంతానికి చేరుకొని పూజలు నిర్వహించి అనంతరం మహిళలు బతుకమ్మలను వాగులో వదిలిపెట్టి దండం పెట్టుకుంటారు . ఈ పండుగతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది...